
గతరాత్రి
నేను కాంచిన
కల
కాంతి
A.S. Murty

రాత్రి 10గంటలకి అమ్మకి మందిచ్చి అమ్మపడుకున్న తరువాత దీపమార్పేసి, గుండెలదాక దుప్పటికప్పి బైటకొచ్చాను. నాన్నగారింకా పడుకోలేదని ఆయన కదలికలద్వారా తెలుస్తోంది. నీళ్ళచెంబు నాన్నగారి మంచంక్రింద పెట్టి వచ్చేస్తున్నాను. అడుగులు చప్పుడు విన్న నాన్నగారు ఇటు తిరిగి...

'ఇంకా పడుకోలేదామ్మా' అన్నారు.

'ఇదిగో వెళ్తున్నా నాన్నగారు' అని చెప్పి నేను వచ్చేశాను.

అమ్మ విషయమే నాకు బెంగగా వుంది. నా పెళ్ళి చూడాలని అమ్మకెంతో కోరికగా ఉంది. కాని, కురూపి నయిన నాకు ఎన్నిసంబంధాలు చూసినా కుదరటం లేదు. ఒకవేళ వచ్చినా, వాళ్ళు నా డబ్బును చూసే కాని నన్ను చూసి చేసికోవడానికి రావటంలేదు. ఆస్తినంతా నాకు కట్నంగా ధారపోస్తే ఇంక చివరికి, తమ్ముడిని చదివించటానికి, అమ్మా నాన్నల శేష జీవితం గడపటానికి మిగిలేదేమిటి?

నాన్నగారు చూసిన సంబంధాల్లో కొందరికి నేను నచ్చలేదు, మరికొందరు నాకు నచ్చలేదు, మరికొందరికి నాన్నగారిచ్చే కట్నం నచ్చలేదు. ఈవిధంగా ఆలోచిస్తూ పడుకున్న నాకు మెల్లగా నిద్దురపట్టింది.

* * *

'ఏమేవ్ ఇలారా' అంటూ నాన్నగారు హడావిడిగా లోపలికొచ్చారు. లోపల పెరట్లో పనిచేసుకుంటున్న అమ్మ కొంగుకి చేతులు తుడుచుకుంటూవచ్చింది. అక్కడే స్తంభానాన్నుకొని నిలబడ్డ నాకు హడావిడివికి, అమ్మకి మళ్ళీ ఎక్కడ గుండెదడ వస్తుందోనని భయమేసింది.

'అబ్బబ్బా ఏమిటండీ అలా గావుకేక లేస్తారు' అంది అమ్మ.

'ఇంకా నెమ్మదిగా 'ఏమిటండీ' అంటావేమే. అమ్మాయిని చూసుకుందికి యెవరో వస్తున్నారు. పెయ్యేటివారుట. వాళ్ళది వరంగల్లుట. అమ్మాయిని లోపలికి తీసికెళ్ళి తయారు చెయ్యి' అంటూ వచ్చినంత హడావిడిగాను వెళ్ళిపోయారు నాన్నగారు.

నాన్నగారెళ్ళిన పది నిమిషాలకి ఆశ్చర్యం నుండి తేరుకున్న అమ్మ గబగబా వంట యింట్లోకి వెళ్తూ అక్కడే ఉన్న నన్ను చూసి 'అమ్మాయి లీలా, తొందరగా ముఖం కడుక్కొని నీ పుల్‌వాయిల్ చీర కట్టుకుని తయారుగా ఉండమ్మా' అన్చెప్పి వెళ్ళిపోయింది.

నేను పెరట్లోకి వెళ్ళి ముఖం కడుక్కొని లోపలి కెళ్తున్నాను. అప్పటికే నాన్నగారి గొంతు వీధిలో విన్పించడంతో నేను గబగబా చీర మార్చుకొని జడేసుకున్నాను. సరిగ్గా అప్పుడే నాన్నగారు 'అమ్మాయిని తీసుకురావే' అని కేక వేసారు. ఈ పెళ్ళి చూపులు ఇప్పటికి చాలా సార్లయినా ఈసారి మాత్రం ఎందుకో భయంగా వుంది.

అమ్మ నన్ను, ముందు హాల్లోకి తీసికెళ్ళింది. ఆ వచ్చిన వాళ్ళు నలుగురు. అందులో ఇద్దరాడవాళ్ళున్నారు. బహుశ వాళ్ళు అతని తల్లి, చెల్లెలు అయి ఉంటారు. మగవారిలో ఒకాయన అతని తండ్రయి వుంటాడు. అందులోంచి ఒకరు 'నీ పేరేమిటమ్మా' అని ప్రశ్నించారు.

'లీలావతి' అని మెల్లగా జవాబిచ్చాను.

తరువాత మామూలు పెళ్ళి చూపుల తతంగం ముగిసింది. నాన్నగారు నన్నుద్దేశించి 'ఇంక నువ్వు లోపలి కెళ్ళమ్మా' అన్నారు.


నేను మెల్లగా లేచి లోపలి కెళ్ళిపోతూ, ఒక్కసారి అతన్ని చూద్దామన్న ఉద్దేశ్యంతో గుమ్మం దగ్గర ఆగి వెనక్కి తిరిగి చూసాను. అతని చూపులతో నా చూపులు కలుసుకున్నాయి. వెంటనే నేను సిగ్గుతో తల వొంచుకొని లోపలి కెళ్ళిపోయాను. ఈ పెళ్ళి చూపుల యొక్క ఫలితం తెలుసుకోవాలని, నాకెంతో ఆత్రం ఉంది. అందుకని నేను తలుపు చాటున నిల్చున్నాను.

పెళ్ళివారి తరపునుంచి 'పిల్ల నచ్చిందన్న' సమాధానం నా కెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది.

నేనా ఆశ్చర్యానందాల్లోంచి తేలుకోక మునుపే అమ్మ లోపలికొచ్చి 'ఇన్నాళ్ళకి నీకు కళ్యాణఘడి యొచ్చిందమ్మా' అంటూ కౌగలించుకొని కన్నీళ్ళెట్టుకుంది.

నేను, అమ్మా కలిసి పూజామందిరంలో కెళ్ళి వెంకటేశ్వరస్వామి పటానికి మనసారా నమస్కరించాము. ఈ సంబంధం తెచ్చిన మామయ్యకి నేను మనసులోనే నమస్కరించాను.

ఆ రోజునుంచి సరిగ్గా వారం రోజులకి, పెళ్ళివారి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. ఆ నెలాఖరు నున్న ముహూర్తాలలో ఒక ముహూర్తం నిశ్చయించినట్లు వారు వ్రాసారు.



## లిట్ క్విజ్ నెం. 64 - 16 క్లూలు

**1.** మన కిష్టమైనా, కాకపోయినా వయః వృద్ధి/పీడ సదా మన అస్తిత్వమందలి అఖండ భాగమై వుంటుంది.

**2.** సామాన్యంగా చెప్పడంలో, సభ్యత/సంతుష్టి మనకు ఏ ప్రమాణంలో లభ్యమో, దానికి వ్యతిరేక ప్రమాణంలో సహన సమ్మతి వున్నట్లు కనిపిసున్న దనుట అతిశయోక్తి కానేరదు.

**3.** ఈనాడు ఇంగ్లీషు వ్యాపారం/సంస్కృతి సాధనకంటె ఎక్కువగా రాకపోకల సంపర్క సాధనం తరుచు అభ్యసించబడుచున్నది.

**4.** సమానత/వ్యక్తిత్వంయొక్క నిషేధం మానవతకు మృత్యువై యున్నది.

**5.** ధార్మిక వివేకానికి ద్వారం వినమ్రత/శాంతియందు గలదు, దాసత్వమందు కాదు.

**6.** మీరు జీవనం/ప్రేమ విషయం కొంత వరకు అవగాహన చేసుకొనజాలనిదే సాహిత్యమును ఎన్నటికీ అవగాహన చేసుకొన నారంభించజాలరు.

**7.** వ్యవహారికంగా విద్యాభ్యాసం ఎంత వ్యాపకమై యున్నదో జీవితం/శిక్షణ అంతా వ్యాపకమై యున్నది. మరియు అది కేవలం బాల్య మరియు యవ్వనావస్థయొక్క విశేషతకాదు.

**8.** విధేయత/బలి ప్రేమకు పరీక్షయై వున్నది.

**9.** సంగఠన / తయారీ లేనిదే ఏ ఘనకార్యమున్ను నెరవేర్చబడజాలదు.

**10.** స్వకీయ జీవనంలో ప్రస్తుతం అధిక ప్రమాణంలో ఇతర ఇచ్ఛలకు భిన్నంగా ఔచిత్యం / సంతుష్టి లేనట్టి ఆర్జితేచ్ఛయందుగల నశక్తి, దృఢత కార్యంయొక్క ఏ ఉద్దేశ్యమందునులేదు.

**11.** భౌతిక సంపన్నత / సురక్ష మనుష్యుని అంతరిక శక్తులను క్రమేణా నిద్రపుచ్చును.

**12.** సుఖజనులు సింహావలోకనం / క్రాంతి యందు భోగ్యం కలిగించుకొనరు.

**13.** తరతరముల నుండియు భగవంతుని పూజించుటలో అత్యుత్తమ విధానం బలిదానం / సేవ అని మానవుని దృఢ భావనయై యున్నది.

**14.** నిజంగా శాంతికి ఒక్కటే మార్గం విజ్ఞానం / సురక్షయై యున్నది.

**15.** యుద్ధం / ధనం మానవతాయుతం కాదు మరియు ఎప్పటికీ కాజాలదు.

**16.** ధనము / వివేకముకు ఎట్టి రాష్ట్రీయతలేదు ఏ హద్దు మేరాలేదు అనేది మనం మరువరాదు.

## No. 64 - 16 CLUES

(1) Whether we like it or not, **Ageing / Suffering** will always be an integral part of our existence down here.

(2) Generally speaking, it is probably not an exaggeration to state that our willingness to endure seems to be in inverse proportion to the degree of **Civilization / Satisfaction** attained.

(3) Nowadays, English is often taught more as a means of communication than as a vehicle of **Commerce / Culture.**

(4) The denial of **Equality / Individuality** is the death of humanity.

(5) The gate to religious wisdom lies in **Humility / Serenity** and not in servility.

(6) You will never begin to understand literature until you understand something of **Life / Love.**

(7) Learning is practically co-extensive with **Living / Training** and is not merely a characteristic of childhood and youth.

(8) **Obedience / Sacrifice is the test** of love.

(9) No great work can be done without **Organisation / Preparation**

(10) In private life, no motive of action is at present so powerful and so persistent as acquisitiveness, which unlike most other desires, knows no **Propriety / Satiety.**

(11) Material **Prosperity / Security** lulls a man's inner powers to sleep.

(12) Happy people do not indulge in **Retrospection / Revolution.**

(13) Down the course of ages, men have felt that the most appropriate form of worship of God is **Sacrifice / Service.**

(14) **Science / Security** is, indeed, the only gateway to peace.

(15) **War / Wealth** is not humane and never will be.

(16) We must not forget that **Wealth / Wisdom** has neither nationality nor boundary.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. ఒక్కొక్క క్లూ యందలి పదములు అక్షర వరుస క్రమములో వ్రాయబడినవి. క్లూలయందు మొదటి పదములు అక్షర వరుసక్రమములో నున్నవి. ఈ కొటేషనులు యే పుస్తకము నుండి తీసుకొన్నది అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

ప్రతి ఆదివారము సండేస్టాండర్డ్ నందు "ఇంగ్లీష్ క్లూలు మరియు ఎంట్రీఫారము చూడండి.

## గత రాత్రి...

అమ్మ లేని ఓపిక తెచ్చుకొని పెళ్లి పనులు చేస్తోంది. అమ్మకు పెళ్లిపనుల్లో సాయం చెయ్యటానికి నాన్నగారు, పిన్నిగారింటికి వెళ్లి, వాళ్ల కుటుంబాన్ని తీసుకొచ్చారు. పెళ్లిరోజు దగ్గరపడ్డ కొలది బంధువులు రావడం మొదలుపెట్టారు.

ముహూర్తం రాత్రి 8-30 నిమిషాలకి నిశ్చయించారు. పెద్ద ముత్తయిదువులు నన్నలంకరిస్తున్నారు. పెళ్లికొడుకుని మంగళస్నానానికి తీసికొచ్చారు. శరీరం లోపల ఉన్నా మనసు మాత్రం పెళ్లికొడుకు చుట్టూ పరిభ్రమిస్తోంది.

గౌరీపూజకు కూర్చోపెట్టారు. నేను ఆ ఆది దంపతులకు భక్తితో నమస్కరించాను. నన్ను దీర్ఘసుమంగళిగా దీవించమని గౌరీదేవిని ప్రార్థించాను.

ముహూర్తం సమీపించడం వల్ల, మామయ్య నన్ను తీసికెళ్లడాని కొచ్చారు. చేతిలో కొబ్బరి బొండంతో, నుదుట నిలువు బొట్టుతో, కాళ్లకు పారాణితో, తలలో పూలతోవున్న నన్ను ఇద్దరుముత్తయిదువులు ఇరుప్రక్కలా పట్టుకొని నడిపించు కెళుతుండగా, మామయ్య బుట్ట పట్టుకొని వెనకాల వచ్చారు.

పీటలమీద కూర్చున్నాను. మా ఇద్దరి మధ్య తెర వెలిసింది. బ్రాహ్మణులు చెపుతున్న మంత్రాలను ఆయన శ్రద్ధగా వల్లె వేస్తున్నారు. ఇంతలో తెర తొలిగింది. ఆయనకేసి చూడాలని తలెత్తిన నాకు ఆయన చూపుల నెదుర్కొనే శక్తి లేక, వెంటనే తలవొంచుకున్నాను.

మంగళవాయిద్యాలు మిన్నుముట్టాయి. నా మెడలో మంగళసూత్రం వెలిసింది. పురోహితులు మా కొంగులు ముడివేశారు.

* *

తొలికోడి కూసింది. వెంటనే ఉలిక్కిపడి లేచాను.

ఇంతసేపూ నేను కన్నదంతా కలేనని, యదార్థం కాదని తెలిసికొన్న నేను ఎంతో బాధపడ్డాను.

**అదే సమయంలో కలలోనయినా ఆ ఆనందం అనుభవించగలిగినందుకు ఒక ప్రక్క సంతోషించాను కూడా!** ●